# మారు పేరు ముచ్చట్లు

రచన: పెనుగొండ బసవయ్య

"-బ్బ్రా-వుండవే!-యెప్పుడూ-నీకిదే పనా?"

"సరేలే!-నాదే తప్పు!-అయినా యింతకూ-మీ ఆయన పేరు పదే పదే-నేను తలవడమేమిటి?-"

"బాగానే వుంది...సరసానికి వేళా పాళా లేదేమిటి? ఎప్పుడూ అదే పనా?...ఇదుగో ప్రభాకరం వస్తున్నాడు-అదుగో ప్రభాకరం వస్తున్నాడంటావు. నేను వుడికిపోతాననా-?"

"నీదంతా—విచిత్రమే!—పెళ్ళికాకముందే మొగుడని అంటున్నావే!-సరేలే-త్వరగా రా! కాఫీ త్రాగు-షికారుకి వెళ్దాం-!"

"బాబూ... నేను రాలేను ఇవాళ...షికారుకు రాలేనమ్మా!-నాతలంతా పగిలిపోతుంది" అని జానకి అన్నది.

"అయితే-రావు కదూ! బలే గడుసుదానివే! నిన్నెవరు పెళ్ళిచేసుకుంటారో, కాని-వాడిదుంప తెంపుతావులే" అని లీలావతి షికారుకి బైల్దేరింది.

బీచివేపు షికారు వెల్తున్న 'లీల' మనసు—యేమిటేమిటో ఆలోచనలకు దారి తీస్తుంటే-సముద్రతరంగాలమీదనుండి వచ్చే చల్లనిగాలి-ఆమె రబ్బరు సిల్కు చీరనూ నుదుటిమీది వుంగరాల వెంట్రుకలనూ స్పృశిస్తూ దూసుకుపోతూ వుంది!-హటాత్తుగా ఆమె మనసులోని ఆలోచనలు దూరంగా వెళ్తున్న-ప్రభాకరాన్ని చూడడంతోనే--ఆగిపోయినై!--గబగబా వెళ్ళి అతన్ని చిరునవ్వుతో పలకరించి సముద్రపొడ్డుకు వెళ్లి-ఇసుక తిప్పమీద కూచుని, సరదాగా-సముద్రపు కెరటాల తీయని రాగాలని వింటూ-నీళ్లలోని తమ ప్రతి బింబాల్ని చూసుకుంటూ లోలోన నవ్వుకుంటూవున్నారు.

"మన పెళ్ళి సంగతిని యేం చేసావు-ప్రభాకర్?" అని లీలావతి ఆశగా ప్రభాకరం వేపు చూసింది.

"పరీక్షలు అయిన తర్వాత, అలాగే..."

"నిజంగానా - నవ్వులాటలుగా అంటున్నావా?" లీలావతి ఆనందంతో-అతనిమాట పూర్తి కాకముందే అడిగింది.

"లేదు, లీలా...! నే నెప్పటికీ అబద్ధమాడను. నాహృదయపీఠంలో-ఇదివరకే నీమూర్తి —ప్రతి బింబితమైంది-! దాన్నితీసివేయగాని కెవరికీ సాధ్యంకాదు లీలా!"

"నేనెంతో అదృష్టవంతురాలను - ప్రభాకరం!" ఆనందంగా అతని వేపు వెర్రిగా చూచింది.

పరీక్షలు అయిపోవడంతోనే - లీలతో చెప్పి ప్రభాకరం యింటికి వచ్చాడు.

ఆనాడు రాత్రి తల్లి అన్నంపెడ్తూ-? 'అబ్బాయ్!-మీనాన్నగారు నీకు సంబంధం మాట్లాడారురా! రేపు నిన్ను చూడ్డానికి వస్తారు. పందొమ్మిదో తారీఖు పెళ్ళి' అని అన్నది తల్లి-ప్రభాకరంతో.

ప్రభాకరం యేమీ మాట్లాడలేదు. రెండు మూడు ముద్దల్లో భోజనం అయిందనిపించుకొని లేచి వెళ్ళిపోయి మతిలేడివాడిలా-మంచంమీద పడుకొని పిచ్చిపిచ్చి ఆలోచనల్తో-లీలకు తనిచ్చిన మాట నమ్మకంతో బాధపడుతూ - ఆ రాత్రి గడిపాడు.

ప్రొద్దున్నే తండ్రి శుభలేఖలు, ఇస్తూ-"మీ స్నేహితులకి యివి పంపించారా!-" అని చెప్పి వెళ్ళిపోయారు.

ప్రభాకరం చేతులు వణికినై, మనసు అందోళనా పరంపరల్తో నిండిపోయింది! "వధువు-సుబ్బలక్ష్మి-" ముందుకు చదవలేక, అయోమయంగా-అక్కడే కూలబడిపోయారు. పరిస్థితంతా తల క్రిందుగా అగమ్య గోచరమై కూచుంది!—

యథాప్రకారంగా – హడావిడి లేకుండా' మామూలుగానే పెళ్ళి తంతంతా గడిచిపోయింది. ప్రభాకరం మనస్సంతా-నీటివొడ్డున పడ్డ చాపలా అయింది. అచేతన విగ్రహంలా–అన్నీ తనకు తెలవనట్లు గనే–ఆతని కళ్ళముందు నడిచిపోతున్నాయ్!

—రాత్రి సంధానమనే మాట గుర్తుకు వస్తున్నకొద్దీ, మనసెటో పోతూంది.

మనసంతా–సముద్ర కల్లోలంలా – మథన 'పడుతూంది.'

తలుపు మూసిన చప్పుడుతో–అతని గుండె గుభేలుమంది! రింగులు రింగులుగా చుట్టుకుంటూ వున్న పూదొత్తుల వాసన దాంట్లోంచివచ్చే సన్నజాజుల వాసనా–లీలకి సెంటు గుమాయింపూ–పిచ్చివాణ్ణి చేసినై. దూరంగా వున్న రేడియో సెట్టు పిచ్చగా చూస్తూంది.

"ప్రభాకరం"—కోయిల కంఠం—అతని హృదయాన్ని దూసుకుపోయింది. వెర్రిగా వెనుతిరిగి చూసాడు.–లీలావతి, తన కళ్లను నమ్మలేనట్లు 'పాము కుబుసపు అరవిందామల్లు గ్లాస్కో చీరతో మెరిసిపోతూ వుంది!

"ఎవరూ?...లీలా!...'—

'ఏమిటండీ?—అలా ఆశ్చర్యపడతారేం—నేనే!"

"శుభలేఖలమీదున్న సుబ్బలక్ష్మి ఎవరూ?" నవ్వుతూ అడిగాడు.

అతనివొళ్లో అమాంతంగా వ్రాలిపోయి-చెక్కిళ్లునిమురూ "నేను కాదూ" అంది.

"అయితే-నీపేరు లీలకాదూ?" అనుమానం పోనట్లు ఆమె కళ్లలోకిచూచాడు.

"నాపేరే-లీలకాదు. నా అసలుపేరు సుబ్బలక్ష్మి! యీపేరు బాగావుండదని కాలేజీలో 'లీలావతి' అని మార్పించాను!–

"నీపేరు నా అంతు తెలుసుకుందే!" ప్రభాకరం కిలకిల నవ్వాడు.

"మాగుపేరెంతపని చేసింది" అని యిద్దరూ ఒకసారి నవ్వుకున్నాడు.

ఎదురుగావున్న కిటికీ చువ్వలలోంచి-జానకి యిద్దర్నీచూచి కిలకిలా నవ్వింది—




ఆరోగ్యజీవనము

మీ అందుబాటులోనే వుంది

మనం ప్రకృతికి దూరమౌతున్నాము

అటులనే ఆరోగ్యానికినీ

కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియెడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షవంతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడకోవాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది. "లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.

సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు

లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:

సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.